Koneru Lakshmaiah Education Foundation
(Deemed to be University estd. u/s. 3 of the UGC Act, 1956)
Accredited by NAAC as 'A++' Grade University ❖Approved by AICTE ❖ ISO 9001-2015 Certified
Campus: Green Fields, Vaddeswaram - 522 502, Guntur District, Andhra Pradesh, INDIA.
Phone No. 0863 - 2399999; www.klef.ac.in; www.klef.edu.in; www.kluniversity.in
Admin Off: 29-36-38, Museum Road, Governorpet, Vijayawada - 520 002. Ph: +91 - 866 -2577715, Fax: +91-866-2577717.

Date: 11.02.2021
Venue: Mangalagiri

# ROAD SAFETY AWARENESS

**Description of the Event:**

The main motto of the Road safety awareness is it is an important way to spread awareness among people about road safety measures and rules. The results of road safety campaigns depend however, first of all, on the manner of communication to road users.. When road safety products are utilized correctly or efficiently, they can help save lives, prevent accidents and injuries, and keep a society functioning in the most optimal way. We team KLEF CEA decided to do rally at Mangalagiri by reading the slogans, by holding placards in the hand.

**Benefits:**

- Keeping a society functioning in the most optimal way.
- Road traffic injuries remain a public health problem, can saves life.
- It is very important to be aware that road traffic injuries remain an important public health problem.

No. of Students participated: 512

No. of Faculty participated: 27

## Event Photos:























**Press Clippings:**



## విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలు అలవర్చుకోవాలి

**మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ షేక్ గోరె సాహెబ్**

**మంగళగిరి, ఫిబ్రవరి 11 (ప్రభన్యూస్) :** విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమ నిబంధనలను అలవర్చు కోవాలని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్.కే. గోరె సాహెబ్ అన్నారు. 32వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా గురువారం పట్టణ పుర వీధుల్లో ట్రాఫిక్ నియమాల గురించి విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ఎంవీఐ గోరె సాహెబ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చునన్నారు. విద్యార్థులు రోడ్డుపై జరిగే ప్రమాదాలను తల్లిదండ్రులకి మరియు చుట్టుపక్కల గల ప్రజలకు తెలియచేసి వారిలో చైతన్యం కలుగచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు పై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించే విధంగా మరియు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. మద్యంసేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలా మంది చనిపోయి ఎన్నో కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలన్నారు. ప్రతీ పౌరుడు విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్.ఐ. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ షేక్ గోరె సాహెబ్**

ఆంధ్రప్రభ Fri, 12 February 2021
https://epaper.prabhanews.com/c/58394285



## విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమ నిబంధనలను అలవర్చుకోవాలి

మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్: విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమ నిబంధనలను అలవర్చుకోవాలని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్.కే. గోరె సాహెబ్ అన్నారు. 32వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా గురువారం పట్టణ పుర వీధుల్లో ట్రాఫిక్ నియమాల గురించి విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ఎంవీఐ గోరె సాహెబ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చునన్నారు. విద్యార్థులు రోడ్డుపై జరిగే ప్రమాదాలను తల్లిదండ్రులకి మరియు చుట్టుపక్కల గల ప్రజలకు తెలియచేసి వారిలో చైతన్యం కలుగచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు పై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించే విధంగా మరియు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలా మంది చనిపోయి ఎన్నో కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలన్నారు. ప్రతీ పౌరుడు విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్.ఐ. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య Fri, 12 February 2021
epaper.suryaa.com/c/58374280



## రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థుల ర్యాలీ

**మంగళగిరి:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ షేక్ గోరెసాహెబ్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా గురువారం వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులతో మంగళగిరి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని గాలిగోపురం వద్ద ప్రారంభమైన ర్యాలీ మెయిన్‌బజార్ మీదుగా మిద్దె సెంటర్ నుంచి గౌతమబుద్ధ రోడ్డు మీదుగా పట్టణ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**మెయిన్‌బజార్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు**

సాక్షి Fri, 12 February 2021
https://epaper.sakshi.com/c/58391809



ఈనాడు
epaper.eenadu.net

## రోడ్డు నిబంధనలపై అవగాహన

**మంగళగిరి, న్యూస్‌టుడే:** పట్టణంలో గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (కేఎల్‌ఈఎఫ్) విద్యార్థులు భారీ అవగాహన ర్యాలీ చేపట్టారు. స్థానిక ఎంవీఐ గోరె సాహెబ్, పట్టణ ఎస్సై నారాయణ, కేఎల్‌ఈఎఫ్ సీఈఏ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీనృసింహ ఆలయ కల్యాణ వేదిక ఆవరణ నుంచి మొదలైన ర్యాలీలో రోడ్డు భద్రతపై రాసిన నినాదాలతో కూడిన ప్లకార్డులు పట్టుకొని స్థానికులకు అవగాహన కల్పించారు. డీన్ రవీంద్రనాథ్, డాక్టర్ పి.గోపీకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, సురేష్, కృష్ణమూర్తి, ఏఎస్ఐ అమరలింగేశ్వరరావు పాల్గొన్నారు.

**ర్యాలీగా వస్తున్న విద్యార్థినులు**

Date : 12/02/2021 EditionName : ANDHRA PRADESH( GUNTUR CITY )
PageNo : 04

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి

## విద్యార్థులతో ఎంవీఐ గోరె సాహెబ్

మంగళగిరి క్రైమ్, ఫిబ్రవరి 11: విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే గోరె సాహెబ్ అన్నారు. 32వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణ పురవీధుల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంవీఐ గోరె సాహెబ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించటం వల్ల రోడ్డు ప్రమాదాలను చాలావరకూ నివారించవచ్చునన్నారు. వాహనదారుడు తప్పకుండా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించేలా, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా విద్యార్థులు తమవంతు అవగాహన కల్పించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడంవల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలా మంది చనిపోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.

కార్యక్రమంలో పట్టణ ఎస్‌ఐ నారాయణతో పాటు పలువురు విద్యార్థినీ, విద్యార్థులు రవాణా, పోలీస్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.




ట్రాఫిక్ నిబంధనలపై ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంవీఐ గోరె సాహెబ్, పట్టణ ఎస్‌ఐ నారాయణ

ఆంధ్రజ్యోతి Fri, 12 February 2021
https://epaper.andhrajyoth

# విద్యార్థిదశ నుంచే ట్రాఫిక్ నియమాలను తెలుసుకోవాలి

**మంగళగిరి, ఫిబ్రవరి11, ప్రభాతవార్త :** విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ నియమ నిబంధనలను అలవర్చుకోవాలని మెటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె.గోరెసాహెబ్ అన్నారు. 32వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా గురువారం పట్టణ పురవీధుల్లో ట్రాఫిక్




నియామాల గురించి విద్యార్థులతో కలసి రా ్యలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ఎంవిఐ గోరెసాహెబ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలు విద్యార్థి దశనుండి అలవర్చుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు. విద్యార్థులు రోడ్డుపై జరిగే ప్రమాదాలను తల్లిదండ్రులకు మరియు చుట్టుప్రక్కల ప్రజలకు తెలియజేసి వారిలో చైతన్యం కలుగచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్, సీటు బెల్టు ధరించే విధంగా, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డుప్రమాదాలు సంభవంచి చాలా మంది చనిపోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలన్నారు. ప్రతిపౌరుడు విద్యార్థి దశ నుండి క్రమశిక్షణతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై నారాయణ పాల్గొన్నారు.

గుంటూరు వార్త Fri, 12 February 2021
https://epaper.vaartha.com/c/58393811